విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 2, ఆగస్టు, 2025 | 4 పేజీలు

గవర్నర్ అశోక్ గజపతి రాజును సన్మానించిన వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : ఇటీవల గోవా గవర్నర్‌గా నియమితులైన మాజీ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు ని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సన్మానించారు. కేంద్రం అశోక్ గజపతి రాజును ఇటీవల గోవా గవర్నర్ గా నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఢిల్లీ విమానాశ్రయంలో అశోక్ గజపతి రాజు దంపతులను ఎంపి కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. గోవా గవర్నర్ గా నియమితులు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఎంపీ వేమిరెడ్డి ఆకాంక్షించారు.

మెట్టప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం: మంత్రిఆనం

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: మెట్టప్రాంత నిరుద్యోగ యువతకు మంచి భవిష్యత్ ను అందించి, ఈ ప్రాంత సమగ్రఅభివృద్ధి కి బాటలువేయడమే లక్ష్యంగా మెగా జాబ్‌మేళా నిర్వహించామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఆధ్వర్యంలోఆత్మకూరుఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో మంత్రి ఆనం సారథ్యంలో మెగా జాబ్‌మేళాను అట్టహాసంగా నిర్వహించారు. తొలుత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ జ్యోతి ప్రజ్వలనతో జాబ్‌మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ కంపెనీల చుట్టూ తిరగడం కాకుండా, కంపెనీలే మన ముందుకొచ్చి ఉద్యోగాలిచ్చేలా మెగా జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టామని, ఇంతటి గొప్ప సువర్ణ అవకాశాన్ని నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇంతపెద్ద జాబ్‌మేళా గతంలో ఎప్పుడూ జరగలేదని, ఆత్మకూరు చరిత్రలో నిలిచేలా మెగా జాబ్‌మేళాను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. రెండురోజుల పాటు ఈ జాబ్‌మేళా నిర్వహిస్తామన్నారు. సుమారు 90కి పైగా రాష్ట్ర, జాతీయ స్థాయి కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటున్నాయని, సుమారు 3వేలకు పైగా యువతీ యువకులు రిజిస్ట్రేషన్లు చేసుకుని జాబ్‌మేళాలో పాల్గొంటున్నారని చెప్పారు. నిర్దిష్ట ప్రక్రియల మేరకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్, స్పాట్ రిజిస్ట్రేషన్లు, విద్యార్హతల పరిశీలన, కంపెనీల ఎంపిక, ఇంటర్వ్యూలు, స్పాట్ అపాయింట్‌మెంట్లు వంటి దశలవారీగా ఎంపిక పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. మెట్టప్రాంత నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్ కోసం గుండ్రా సతీష్‌రెడ్డి సంపూర్ణ సహకారంతో, జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రత్యేక చొరవతోఈ కార్యక్రమాన్ని ఇంతపెద్దఎత్తున ఏర్పాటుచేసినట్లు చెప్పారు. జాబ్‌మేళాకు విచ్చేసిన ప్రతిఒక్కరికి ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా మంత్రి ఆనం స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగుండ్రా సతీష్‌రెడ్డి మాట్లాడుతూమంత్రి ఆనం రామనారాయణరెడ్డి గొప్ప సంకల్పంతో ఈ జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టారన్నారు. పదేపదే జాబ్‌మేళాపై తనతో మాట్లాడుతూ ఎక్కువ కంపెనీలు వచ్చేలా కృషిచేశారని, అధికారులు, కార్యకర్తలతో సమీక్షలు నిర్వహించి, అందరిని సమన్వయం చేసుకుంటూ అన్నీ తాన్కె ముందుకు నడిపించారన్నారు. నిరుద్యోగ యువత అందరూ మన ఇంటి ముందుకు నడిచివచ్చిన ఉద్యోగాలను సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్ పొందాలని పిలుపునిచ్చారు. సుమారు 30కి పైగా పేరెన్నిక గల జాతీయ స్థాయి కంపెనీలుఈ జాబ్‌మేళాలో పాల్గొంటున్నాయని, ప్రతిఒక్కరూ ఈ అద్భుత అవకాశాన్ని చేజార్చుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వెనుకబడిన మెట్ట ప్రాంతం లోని యువతీ యువకులు ఆంగ్లభాష నైపుణ్యం లో కొద్దిగా వెనుకబడి ఉంటారే గాని ఉద్యోగాల్లో కష్టపడి పనిచేసి తమ సామర్థ్యాలను నిరూపించుకుంటారని వివరించారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూజిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన పలు జాబ్‌మేళాల్లోదాదాపు 2 వేలమందికిఉద్యోగాలు కల్పించామన్నారు. మన ముందుకొచ్చినప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జీతం తక్కువని, చిన్నఉద్యోగంఅని చూడకుండా మనల్ని వెతుక్కుంటూ వచ్చిన ఉద్యోగంలో చేరిమంచి ప్రావీణ్యంసంపాదిస్తే కొద్దికాలంలోనే ఉన్నత స్థితికి చేరవచ్చునన్నారు. చేరిన ఉద్యోగంలో కష్టపడి పనిచేసి మంచి అనుభవం సాధిస్తే, ఉన్నత పదవులు తప్పక వరిస్తాయనియువతకు ఉద్బోధించారు. మనం వేసే తొలి అడుగే మన జీవితానికిమంచి బాటలు వేస్తుందన్నారు. ఈ జాబ్‌మేళాలో ఉద్యోగాలు పొందిన అందరూ తప్పకుండా ఉద్యోగాల్లో చేరాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇదే విధమైన స్ఫూర్తితో జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించేందుకు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్, ఏపీ ఇన్ లాండ్ అథారిటీ చైర్మన్ డా. జడ్ శివప్రసాద్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి, ఎన్‌డిసిసి బ్యాంకు చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి ,ఆర్డీవో పావని, తహశీల్దార్ పద్మజ, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బూతులు మాట్లాడేవారే జగన్ వెంట ఉన్నారు: ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి.. ఫ్రస్ట్రేషన్ ఎక్కువై అనవసర మాటలు మాట్లాడుతున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పక్కన వాళ్లు చెప్పింది వింటూ మాట్లాడుతున్నారని విమర్శించారు. రూరల్‌నియోజకవర్గంబుజబుజనెల్లూరులో గురువారం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి తో కలిసి 61 లక్షల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో 61 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఎక్కడి నుంచైనా నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారనికోటంరెడ్డిసోదరులనుఅభినందించారు. అన్నకు తోడుగా గిరిధర్‌రెడ్డి ప్రజల సమస్యలను పరిష్కరించేలా పనిచేస్తున్నారని కొనియాడారు. నెల్లూరుకు వచ్చిన జగన్ మోహన్‌రెడ్డి అనవసరంగా మాట్లాడుతున్నారని చెప్పారు. ఈ ఐదేళ్ల కాలంలో ఏ గ్రామానికైనా జగన్‌మోహన్ రెడ్డి తిరిగారా అని ప్రశ్నించారు. ఏ ఒక్క మంచి పని చేయలేదని, బూతులు మాట్లాడే వారినే లీడర్లుగా తన పక్కన పెట్టుకున్నాడని ఎద్దేవా చేశారు. ఇలాంటి వ్యక్తిని ప్రజలు దూరంగా పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసిందని విమర్శించారు. బటన్ నొక్కి పాలన సాగించేవారని అన్నారు. ప్రతి ఒక్కరి అంతు చూస్తా అనడం తప్పితే మంచి మాటలు రావడం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు.. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా.. రాష్ట్రంలో అవినీతిరహిత పాలన అందిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా బుజబుజ నెల్లూరులో ప్రధాన స్మశానంలో షెల్టర్ ఏర్పాటుకు 10 లక్షల నిధులు మంజూరు చేసిన ఎంపీ వేమిరెడ్డిని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, 25వ డివిజన్‌కార్పొరేటర్‌సత్కరించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సహకారంతో రూరల్ నియోజకవర్గాన్ని అభివృధి దిశగా నడిపిస్తున్నామని చెప్పారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మంత్రి నారాయణ తో కలిసి ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. స్మశాన వాటికలో షెల్టర్ నిర్మాణానికి సహకరించిన ఎంపీ వేమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలను కించపరిచే వ్యక్తులను పరామర్శిస్తూ జగన్ ఏం సందేశం ఇస్తున్నారు?

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : ప్రసన్న లాంటి విలువలు లేని నాయకులను సమర్థిస్తున్న జగన్మోహన్ మోహన్ రెడ్డి తీరు చూస్తుంటే మరో 30 ఏళ్ళ పాటు వైసిపి అధికారం లోనికి వచ్చే అవకాశమేలేదన్నారుకోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు నగరం మాగుంట లే ఔట్ లోని ఆమె నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పై నిప్పులు చెరిగారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి నిజాయతీగా వ్యాపారాలు చేసే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని విమర్శిస్తావా అంటూ సూటిగా ప్రశ్నించారు. మహిళలను కించపరుస్తూ సంస్కార రహిత వాఖ్యలు చేసిన ప్రసన్నలాంటి వారిని పరామర్శించి సమాజానికి ఏం సందేశమిస్తున్నారని ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. తీర్థయాత్రలు చూసాం, జైత్రయాత్రలు, విజయయాత్రలు చూసాం,దండయాత్రలు,ఓదార్పు యాత్రలు లాంటివి కూడా చూసాం ఈ జైలు యాత్రాలేంటని ఆమె జగన్ పై ఛలోక్తులు విసిరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గురించి తెలిసి కూడా ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి విపిఆర్ ని విమర్శించడం భావ్యమా అంటూ నిలదీశారు. శాంతి భద్రతలు కాపాడే పోలీసులను అనవసరంగా ఆడి పోసుకుంటున్నారని కుటుంబాలకుదూరంగా నిద్రాహారాలు లేకుండా విధులు నిర్వహించే పోలీసుల పట్ల ఆమె సానుభూతి ప్రకటించారు. అనిల్,ప్రసన్న లాంటి అచ్చోసిన ఆంబోతుల వల్లే జిల్లాలో వైసిపితుడిచి పెట్టుకుపోయిందన్నారు. ప్రజలు ఛీ కొట్టి 11 సీట్లకు పరిమితం చేసినా వైసిపి నేతల బుద్ధి మారడం లేదన్నారు. మహిళల పట్ల కనీస మర్యాద పాటించని ప్రసన్న లాంటి వారి వల్లమహిళలు రాజకీయాలలోకి రావాలంటేనేభయపడే పరిస్థితులువచ్చాయన్నారు. గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన విధ్వంసాన్ని సరిచేసుకుంటూ ఎంతోకష్టపడి సిఎంచంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కృషి చేస్తుంటే వైసిపి నేతలు పారిశ్రామిక వేత్తలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారనిధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్టాభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి సైంధవుడిలా అడ్డుపడుతుంటే నెల్లూరు జిల్లా పాలిట అనిల్, ప్రసన్న సైంధవుల్లా మారారని వైసిపి నేతలపై నిప్పులు చెరిగారు. ప్రసన్నను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మీ తల్లో, చెల్లో ,ఆవిడో రాజకీయాల్లోకొచ్చి వాళ్లపై ప్రత్యర్థులు నీలా నోరుపారేసుకుంటే నూ ఊరుకుంటావా అంటూ తన ఆవేదన వెళ్లగక్కారు.

పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి జనతాపేటకు చెందిన విడవలపాటి వెంకట నారాయణ- సుమతి దంపతుల కుమారుడు విజయ్ శంకర్ వివాహం కావలి పట్టణ బృందావనం కల్యాణ మండపంలో బుధవారం జరిగింది. ఉదయగిరి మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని వెంకట రామారావు,మేకపాటి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు..కావలి పట్టణం ముసునూరు కు చెందిన కొర్రపాటి మనోహర్- విజయలక్ష్మి దంపతుల కుమారుడు ముఖేష్ కుమార్ వివాహ రిసెప్షన్ - శ్రీదేవి కన్వెన్షన్ బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చిమ్మిలి లక్ష్మయ్య- నాగరత్నం దంపతుల కుమారుడు బాలకృష్ణ వివాహ రిసెప్షన్ కొత్తపల్లి గ్రామంలో జరిగింది.ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. జలదంకి మండలం 9వ మైలు లో పందల శ్రీనివాసులు - నూతన గృహప్రవేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని నూతన గృహం చాలా బాగుందని అభినందించారు..కావలి పట్టణం గాయత్రి నగర్ (నయారా పెట్రోల్ బంక్ వద్ద,ఎస్ ఎం కె కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు..కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి .కావలి పట్టణానికి చెందిన కాకునూరి కిషోర్ - పద్మ దంపతుల కుమార్తె ఆరాధ్య మొదటి జన్మదిన వేడుకలు నయారా పెట్రోల్ బంకు వద్ద,గాయత్రి నగర్ హెూసన్న మినిస్ట్రీస్ లో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు.. ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే . కార్యక్రమంలో .ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, బోగోలు టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు, టిడిపి సీనియర్ నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు,పమిడి రవికుమార్ చౌదరి,కండ్లగుంట మధుబాబు నాయుడు,తట్టవర్తి వాసు, తిరువీధి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

మండల విద్యాశాఖ అధికారిగా పద్మనాభం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలో మండల విద్యాశాఖ అధికారి 1 ఇన్చార్జిగా పి.పద్మనాభం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుతం కుల్లూరు గవర్నమెంట్ హై స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు గా ఉన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులకు మరియు సి ఆర్ ఎం టిలు, ఆఫీస్ సిబ్బంది బాగా పనిచేసి, విద్యార్థులను ఉన్నత స్థాయికి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతి విషయాలలోనూ మండలాన్ని మొదటి స్థానంలో నిలిచే విధంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి 2 జి శేషగిరిరావు మరియు సిఆర్ఎం టిలు, మహేష్, నాగేశ్వరరావు, పెంచలయ్య,ఆఫీస్ సిబ్బంది ఎంఈఓ ని సన్మానించారు

పోలీసు అధికారులకు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సౌజన్య ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో పదవీ విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు ఘనంగా సత్కరించారు.ఎటువంటి అవసరమైన సంప్రదించండి.ఏసమయంలో అయినా అందు బాటులో ఉండి తోడ్పాటును అందిస్తాం.మీరు ఇంత నిబద్ధత గా విధులు నిర్వర్తించారు అంటే దాని వెనక మీ కుటుంబ సభ్యుల తోడ్పాటు ఎంతో ఉందని, వారి తోడ్పాటు వల్లనే మీరు ఇంత విజయవంతంగా మీ సర్వీసును పూర్తి చేశారని తెలిపారు.ఇతర ప్రభుత్వ శాఖల కంటే పోలీస్ శాఖలో పదవీవిరమణ అనేది ప్రత్యేకం.సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం. ఎంతో నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. పదవీవిరమణ పొందాక ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, వ్యాయమ క్రియలు, పుస్తక పఠనం వంటి ఆసక్తిగల అలవాట్లను అలవరుచుకోవాలని సూచన చేశారు.వారి కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల నడుమపోలీస్అధికారు సత్కరించారు. పోలీస్ శాఖలు వారు చేసిన సేవలను గురించి మరొకసారి నెమరువేసుకుంటూ ఆత్మీయ వీడ్కోలు పలికారు. కార్యక్రమంలోటౌన్ డీస్పీ సింధు ప్రియ, రూరల్ డీస్పీ గట్టమనేని శ్రీనివాసరావు, డీస్పీ శ్రీనివాసరావు, ఏ ఆర్ డీస్పీ చంద్రమోహన్, ఏ ఓ చంద్రమౌళి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దిపాటి ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు, మాజీ అధ్యక్షులు, ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది 2 పదవీ విరమణ పొందుతున్న అధికారులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పామాయిల్ ఫ్యాక్టరీలో ప్రమాదం- పలువురికి గాయాలు

విశాలాంధ్ర- ముత్తుకూరు: మండలంలోని పంటపాలెం సమీపంలో ఉన్న బుంగి పామాయిల్ ఫ్యాక్టరీలో క్లీనింగ్ చేస్తూ ఉండగా ఆ వాటర్ లో కెమికల్ పొరపాటున కలవడంతో ముగ్గురు కార్మికులకు కాళ్లు దెబ్బతిన్నాయి. హుటాహుటిన వారిని మండల కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి ఫ్యాక్టరీ యాజమాన్యం చికిత్స చేయించినట్టు తెలిపారు. ఈ సంఘటనను పరిశీలించేందుకు మండల టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నీల మల్లికార్జున యాదవ్, మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన ప్రమాదాన్ని ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చించి తెలుసుకున్నారు. అలాగే హాస్పిటల్లో ఉన్న బాధితులను కూడా పరామర్శించారు. ప్రమాదం పెద్దది కాదని , ప్లాట్ ఫామ్ క్లీన్ చేస్తుండగా అందులో వాడిన వాటర్ లో ప్రమాదవశాత్తు ఇతర కెమికల్ కలవడంతో ముగ్గురు కార్మికులకు మాత్రమే కాళ్లు బొబ్బలు కట్టాయని పెద్ద ప్రమాదం అయితే లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అక్కయ్యగారి ఏడుకొండలు, షఫీ ఉల్లా,సుంకర శ్రీనివాసులు యాదవ్, ముత్యం గౌడ్, సాయితదితరులు పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు ముర్రు పాలు శ్రేష్టం

విశాలాంధ్ర-ముత్తుకూరు: బిడ్డ పుట్టిన వెంటనే తల్లి నుండి మొదటిసారిగా వచ్చే మురుపాలను బిడ్డకు తాగించడం వల్ల వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ అమ్మనమ్మ తెలిపారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు మండలంలోని మూడు సెక్టార్ల పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో జరుగుతుందని ఆమె తెలిపారు. శుక్రవారం మండలంలోని తాళ్లపూడి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు ఆరు నెలల పాటు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం, కోడిగుడ్లు, పాలు వంటి వాటిని బిడ్డకు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే 2 ఏళ్లపాటు తల్లిపాలు బిడ్డకు ఇవ్వాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి. జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు గురవయ్య, చంద్రకళ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

కొత్త పింఛన్లను పంపిణీ చేసిన దందోలు

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలోని జోరేపల్లి గ్రామ పంచాయతీ నందు కొత్తగా మంజూరైన 12 మంది పెన్షన్ దారులకు శుక్రవారం పెన్షన్ పంపిణీ చేసిన రాపూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, లబ్ధిదారులు మాట్లాడుతూ కొత్త పెన్షన్ మంజూరైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకి వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యత రైతులకు అవగాహన

విశాలాంధ్ర -కందుకూరు : కందుకూరు మండలం ఓగురు గ్రామ వ్యవసాయాధికారి, కందుకూరు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఆత్మ పథకం కింద ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయాధికారిణి గీతా ప్రకాష్ ప్రకృతి వ్యవసాయం వివిధ పద్ధతుల గురించి రైతులకు వివరించారు. అనంతరం వివిధ రకాల కషాయాలైన జీవక్రియలను తయారు చేసి రైతులకు చూపించారు. ఈ కార్యక్రమం లో ఏ డి ఏ శేషా రెడ్డి, గుడ్లూరు మండల వ్యవసాయ అధికారి రవి కుమార్, సాంకేతిక వ్యవసాయాధికారి జి. మధు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని చుండి గ్రామంలో శుక్రవారం గ్రామ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చెరువుపల్లి సాంబయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చుండి గ్రామంలో పెన్షన్ పొందుతున్న బొమ్మినేని లక్ష్మీనసింహం మరణించడంతో వారి భార్య బొమ్మినేని వరమ్మ కు వితంతు పెన్షన్ మంజూరు చేసి ఇప్పించడంతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు కి మాలకొండ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రికి, గ్రామ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చెరువుపల్లి సాంబయ్య కి ఆమె ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సుజాత, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం: సూపర్వైజర్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: పుట్టిన బిడ్డకు మొదటిసారి ముర్రు పాలు తాగించడం వలన వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి బిడ్డ ఆరోగ్యంగా ఉంటాదని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. శుక్రవారం కందుకూరు ప్రాజెక్ట్ వలేటివారిపాలెం 2 సెక్టార్ శామీరపాలెం అంగన్వాడీ సెంటర్ లో సీడీపీఓ మాధవిలత సూచనల మేరకు సూపర్వైజర్ సునీత అధ్యక్షతన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగష్టు 1 నుండి ఆగష్టు 7 వ తేదీ వరకు తల్లిపాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ హక్కు అని తొలి టీకా జీవితానికి కవచం అన్నారు. ఆరోగ్య భవితకు బలమైన పునాది తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకే కాదు తల్లికి కూడా మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా రక్షణ నిస్తుంది అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, అంగన్వాడీ కార్యకర్తలు ఉషారాణి, కళ్యాణి, ఏఎన్ ఎం అరుణ,ఆశా, స్కూల్ టీచర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ హామీలన్నీ గాలి కబుర్లే

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం పోలినేని పాలెం గ్రామం లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం పై గురువారం రాత్రి సమావేశం నిర్వహించి అనంతరం గ్రామంలో పర్యటించిన మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ అంబేద్కర్ను చూస్తే రాజ్యాంగం,అబ్దుల్ కలాంను చూస్తే రాకెట్లు,ఉప గ్రహాలు స్మరణ కు వచ్చినట్లు చంద్రబాబును చూస్తే దగా,నయవంచన, మోసం గుర్తుకు వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనుమోలు లక్ష్మీనంసింహం, చింతల పూడి రవీంద్ర(ఎంపీటీసీ), నల్లమోతు చంద్రమౌళి, గుత్తా గోపి, ఇరపని అంజయ్య, పెయ్యల మల్లికార్జున, పొట్టేళ్ల క్రిష్ణయ్య, కొల్లూరు కోటయ్య,ప్రగడ సుధాకర్, తుళ్లూరి ఆదిలక్ష్మి, ధరణి, తుమాటి వెంకటేశ్వర్లు, అనుమోలు సుబ్బారావు, డి.నరసింహం, గుమ్మా మాధవ రావు, నల్లగర్ల మాధవరావు, గుంటగాని లక్ష్మయ్య, గోచి పాతల మాధవ రావు, దార్ల చిన్నయ్య , గుండాబత్తిన మాధవరావు, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

జగన్ నెల్లూరు పర్యటన గ్రాండ్ సక్సెస్

వైయస్ఆర్ సీపీ నేతలు వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : మాజీ సీఎం జగన్ నెల్లూరు జిల్లా పర్యటనను అడ్డుకునేందుకు చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు వాటిని తిప్పికొట్టారని, ఆయన పర్యటనను విజయవతం చేశారని నెల్లూరు వైయస్ఆర్‌సీపీ నేతలు స్పష్టం చేశారు.పార్టీ కార్యాలయంలో శుక్రవారంజిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, ఆనం విజయ్‌కుమార్ రెడ్డి, మేరగ మురళి, కాకాణి పూజిత తదితరులు మీడియాతో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక మాజీ సీఎం పర్యటనకు జనం రాకూడదని రోడ్లను కూడా తవ్వేయడం, జేసీబీ లను అడ్డం పెట్టడం చూశామని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్బంధాలను అధిగమించి వేలాదిగా జనం వైయస్ జగన్ వెంట నడిచారని, ప్రజల్లో ఆయనకున్న ఆదరణకు ఇది నిదర్శనమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూమా కుటుంబం 1961 నుంచి రాజకీయాల్లో ఉంది. ఇలాంటి ఘటనలు ఎప్పుడూ చూడలేదు. హోంమంత్రి, డీజీపీ, ఐజీ, ఎస్పీ పర్యవేక్షణలో మా పార్టీ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా నిర్బంధించారు. ఒంగోలుకి చెందిన పోలీస్ అధికారి నామీద లాఠీతో దాడికి దిగాడు. గోర్లతో రక్కారు. తిరిగి నా మీద రెండు కేసులు పెట్టారు. అరెస్టులు చేసినా భయపడే ప్రసక్తే లేదు. ఈరోజు కూడా ప్రెస్ మీట్ జరగకుండా అడ్డుకునేందుకు పార్టీ ఆఫీసు మీదకు టీడీపీ గూండాలను పంపించారు. అయినా మేంఆగిపోలేదు. ఇలాంటి దాడులకు, కేసులకు వెరసే ప్రసక్తే లేదని ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కష్టాల్లో ఉన్న మా కుటుంబానికి వైయస్ జగన్ నెల్లూరు వచ్చి భరోసా ఇవ్వడం మాకెంతో బలాన్నిచ్చింది. మాజీ సీఎం వైయస్ జగన్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఒక అన్నలా మాకు భరోసా ఇచ్చారు. కానీ దాన్ని కూడా కొన్ని పత్రికలు వక్రీకరించి రాశారంటే వారిని ఏమనాలో అర్థం కావడం లేదు. వైయస్ జగన్ కోసం కార్యకర్తలు రావొద్దని మైకులతో రోడ్లపై ప్రచారం చేశారు. ప్రపంచానికి తెలిసింది. మానాన్న కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎలాంటి తప్పు చేయలేదని, అక్రమ కేసుల్లో జైల్లో నిర్బంధించారని ప్రజలు నమ్ముతున్నారు. ఇదంతా చూస్తుంటే మనం ప్రజాస్వామ్యం లోనే ఉన్నామా లేక బ్రిటీష్ రాజ్యంలో ఉన్నామా అనే అనుమానాలు కలుగుతున్నాయని కాకాణి పూజిత అన్నారు. విలేకరుల సమావేశంలో పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలోని తోపు గుంట, వెంకటరెడ్డి పల్లి, రాజుపాలెం గ్రామాలలో శుక్రవారం సిడిపిఓ సునంద సూచనల మేరకు సూపర్వైజరు రాజేశ్వరి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్ర మంలో టీచర్లు, రవణమ్మ, అరుణ, మమత, అంగన్వాడి ఆయాలు మాధవి, పెంచలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మనుబోలు ఎంఈఓగా ఓబులు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల విద్యాశాఖ అధికారిగా జె ఓబులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇందుకూరుపేట మండలం మైపాడు ప్రభుత్వ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ ఎంఈఓగా అదనపు బాధ్యతలను చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. వచ్చే ఏడాది మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతం సాధించేలా కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు ప్రతి రోజు నిర్ణీత సమయానికి పాఠశాలకు హాజరు కావాలన్నారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం పాఠశాలలలోనే తినాలన్నారు.

పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర- కలువాయి: ఎన్టీఆర్ భరోసా ద్వారా కలువాయి మండలానికి 119 స్పౌజ్ పింఛన్లు మంజూరైనట్లు. ఇన్చార్జ్ ఎంపీడీవో యం. భవాని తెలిపారు. మంజూరైన నూతన పింఛన్లను, మండల కేంద్రమైన కలువాయి టిడిపి నాయకులు చల్లా రఘురాం రెడ్డి, చల్ల విజయ్ భాస్కర్ రెడ్డి, తోపు గుంట గ్రామంలో గుండపనేని హరిబాబు నాయుడు, చంద్రమౌళి నాయుడు అందజేశారు.

పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-మనుబోలు : రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచనలతో మనుబోలు పంచాయతీ నందు శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించడం జరిగింది పచ్చిపాల రామిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు అధికారులతో కలిసి నూతన స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పచ్చిపాల చంద్రశేఖర్ రెడ్డి, మనుబోలు టౌన్ అధ్యక్షుడు మారంరెడ్డి రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలికి రమేష్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి రాయపాటి కిరణ్, కలికి వినీల్ రెడ్డి ,శాలివాహన జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లగిరి ప్రసాద్, మనుబోలు టౌన్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఏకాంబరం సుబ్బయ్య నియోజవర్గ ఐటిడిపి కార్యదర్శి గుంజి సతీష్ పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలో కుల్లూరు-2 రైతుసేవా కేంద్రం పరిధిలో వెంకటరెడ్డిపల్లి మరియు రాజుపాలెం గ్రామరైతులు ఈ మధ్య కాలంలో యూరియా కోసం పడుతున్న ఇబ్బందులను, ఆ గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ వి.యశోద,మండల వ్యవసాయ అధికారి చల్లా కళారాణి దృష్టికి తీసుకెళ్లడంతో, వ్యవసాయ అధికారి స్పందించి వెంటనే మండల నాయకులతో మరియు జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడి 400 బ్యాగ్స్ యూరియాను తెప్పించి పంపిణీ చేశారు. రైతులకు యూరియా కొరత లేదని,కానీ రైతులు తగిన మోతాదులో మాత్రమే యూరియాను వాడాలని, రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది. రైతుల పై మండల వ్యవసాయ అధికారి గా చొరవ చూపించిన విధానముపై ఆ గ్రామ రైతులు ఆమెకు అభినందనలు తెలిపారు.

వితంతువులకు అండగా కూటమి ప్రభుత్వం: మోషే

విశాలాంధ్ర-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం , రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్నాడని అందుకు నిదర్శనమే నూతనంగా వితంతువులకు మంజూరు చేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లేనని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే అన్నారు. వితంతువు పెన్షన్లు మంజూరు చేయించిన కూటమి ప్రభుత్వానికి , ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కంజుల రామచంద్రారెడ్డి , కంజుల కృష్ణారెడ్డి , సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ చిత్తూరి ఆదిలక్ష్మి , పార్టీ కార్యకర్తలు గోచిపాతల దావీదు , గోచిపాతల దావీదు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య గంగిశెట్టి లక్ష్మీ నారాయణ

మృతి పట్ల అరసం సంతాపం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో తులనాత్మక అధ్యయన శాఖ అధ్యక్షులుగాద్రవిడ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా పనిచేసిన ఆచార్య గంగిశెట్టి లక్ష్మీ నారాయణ మరణం పట్ల తెలుగు విశ్వవిద్యాలయం తీవ్ర సంతాపం తెలియజేసింది. ఆయన కేవలం ఆచార్యులే కాకుండా కవి , నాటక రచయత ప్రతిభావంతులైన అనువాదకులని,తెలుగు, కన్నడ, ఇంగ్లీష్ భాషలలో నిష్ణాతులని అరసం నెల్లూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ గుర్తు చేసారు .అంతర్జాతీయ కవి అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెరుగు రామకృష్ణ వారు తెలుగు విశ్వవిద్యాలయానికి,ద్రావిడ విశ్వవిద్యాలయం కు అందించిన సేవలను శ్లాఘిస్తూ ఈ ఉదయం అమెరికాలో వారి మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి ని వ్యక్తపరిచారు . జ్ఞానపీఠ గ్రహీత భైరప్ప కన్నడం లో రచించిన ""పర్వ " నవలను అత్యంత సమర్థం గా తెలుగు లోకి అనువదించారని,ఆ అనువాదానికి కేంద్ర సాహిత్య అకాడెమి " అను వాద సాహిత్య పురస్కారంతో సత్కరించిందని,. జ్ఞాన పీఠ గ్రహీత ఇందిరా గోస్వామి హిందీలో రచించిన " విషాద కామరూప " నవల ను కూడా తెలుగు లో అనువదించారు అమెరికా లో ఉంటూ " సిరి కోన సాహిత్య అకాడెమి " ఆన్లైన్లో నిర్వహిస్తు అనేక మంది కవు లకు , రచయితలకు వేదిక కలిపిస్తూ న్నారు . ఆయన మృతి తెలుగు సాహిత్య రంగానికి తీరని లోటని డాక్టర్ పెరుగు రామకృష్ణ తెలిపారు.

మండలంలో 120 వితంతు పెన్షన్లు

విశాలాంధ్ర- ముత్తుకూరు: మండలంలో ఆగస్టు నెలలో 120 మందికి స్పౌస్ వితంతు పింఛన్లను కొత్తగా ఇవ్వడం జరిగిందని టిడిపి మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు నెలలో 2023 డిసెంబర్ 1 నుండి వివిధ కారణాలవల్ల ఆగిపోయిన స్పౌస్ వితంతు పింఛన్లు కూడా మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అక్కయ్య గారి ఏడుకొం డలు, షఫీ ఉల్ల , సుంకర శ్రీనివాసులు పాల్గొన్నారు, అలాగే కృష్ణపట్నం పంచాయతీలో జరిగిన ఎన్టీఆర్ పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాగాల శివకృష్ణ, కృష్ణపట్నం శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ, శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసుల ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మదేవంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ, బొబ్బేపల్లి అంకయ్య, అల్లిముత్తులు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

అన్నదానంలో నాణ్యత పాటించండి

ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ శుక్రవారం ఏఎస్పేట దర్గాను సందర్శించారు. ముందుగా దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దర్గా ను పరిశీలించారు. ఈ సందర్భంగా దర్గాలోని భక్తులతో మాట్లాడి వారికి కలిగే అసౌకర్యాల గురించి తెలుసుకున్నారు. దర్గా పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఏ ఎస్ పేట దర్గాలో జరిగే నిత్య అన్నదాన సత్రాన్ని పరిశీలించారు. సత్రంలో స్వయంగా భోజనం చేసి భోజనంలో నాణ్యత లోపాలను గుర్తించి నిర్వాహకులను మందలించారు. భక్తుల కోసం ప్రతిరోజు నిర్వహించే అన్నదాన సత్రంలో నాణ్యతను పాటించాలని, నాణ్యత లేకపోతే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం దర్గా నిర్వహణ,తదితర అంశాల గురించి సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. దర్గా లో జరుగుతున్న అవినీతి ని, అవకతవకలను గుర్తించి సిబ్బందిని మందలించారు. వారితో పాటు టీడీపీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి జాఫర్ షరీఫ్ ఉన్నారు.

చుట్టపాళెంలో శ్రీరామ మందిర ప్రారంభోత్సవ పూజలు

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు మండలంలోని చుట్టపాళెం గ్రామంలో ఈనెల 1వతేదీ నుండి 3 వ తేది వరకు జరుగు శ్రీ సీతాలక్ష్మణ హను మత సమేత శ్రీ కొండండ రామ స్వామి వారి నూతన విగ్రహం ప్రతిష్ఠ మొదటి రోజైన శుక్రవారం ఉదయం గణపతి పూజ,పుణ్యాహవాచనము నాంది,దీక్షా బంధనం,కలశ స్థాపన ములు, ఋత్వికవరణము, పంచగ మ్యారాధన, మంగళహారతి తీర్థ ప్రసాదాలు,గ్రామ ప్రజలు అందరు కలిసి అత్యంత వైభవంగా మొదటి రోజు కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. కార్యనిర్వాహకులు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

భారీ వాహనాలు తిరగటంతో

గుంతలు పడ్డ కలువాయి- సోమశిల రోడ్డు: ట్రాఫిక్ అంతరాయం

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలో ప్రధాన రహదారులు అంతా గుంతలమయమయ్యాయి.. కృష్ణపట్నం పోర్ట్ నుండి సంగం, ఆత్మకూరు జాతీయ రహదారిపై వెళ్ళవలిసిన భారీ వాహనాలు టోల్గేట్ లను, దూరాన్ని తప్పించుకొనుటకు అధిక లోడ్లతో కలువాయి, వెంకటరెడ్డిపల్లి మార్గం గుండా వచ్చి బద్వేల్ జాతీయ రహదారిపై కలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కలువాయి బస్టాండ్ సెంటర్ లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది.. అంతే కాక వెంకటరెడ్డిపల్లి సర్కిల్ వద్ద ప్రతి రోజు ఎదో ఒక భారీ వాహనం ఇరుక్కుపోయి రోడ్డు అంతా భారీ గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు భారీ అంతరాయం ఏర్పడుతుంది.ప్రతిరోజూ వందల సంఖ్యలో భారీ వాహనాలు కలువాయి మార్గం గుండా వస్తున్న సంబంధిత అధికారులు మాత్రం వాహనాలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినబడుతున్నాయి.. సంబంధిత అధికారులు చొరవతీసుకుని భారీ వాహనాలను కలువాయి వైపు రాకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

ముద్దుమూడిలో అగ్నిగుండ ప్రవేశ మహోత్సవం

విశాలాంధ్ర - మనుబోలు : మనుబోలు మండల ఎ ˊరిదిలోని ముద్దుమూడి గ్రామంలో గురువారం రాత్రి శ్రీ పాండురంగ స్వామి చెక్కభజన ,పండగ భజన అగ్నిగుండ ప్రవేశ మహోత్సవం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఈ పూజ కార్యక్రమాలు నిర్వహించడం గ్రామస్తుల ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా

ఈ పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు గ్రామము నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాలనుండి కూడా ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. గ్రామంలో ఈ పూజా కార్యక్రమాల దృష్ట్యా విద్యుత్ దీపాల అలంకరణతో అలంకరించారు. శ్రీ రుక్మిని సమేత శ్రీ పాండురంగ స్వామి అగ్నిగుండం తెల్లవారు జామున ప్రవేశ మహోత్సవం ప్రత్యేకత గానిలిచాయి. కార్యక్రమాన్ని తిలకించేందుకు వీరంపల్లి ,చౌటపాలెం, కొమ్మలపూడి ,చెరుకు మూడి, బండేపల్లి, పొదలకూరు, నేదురుమల్లి, తాటిపర్తి, చుట్టుపక్కల గ్రామాల నుంచి పండరి భజన, చెక్కభజన, గురువులు భక్తులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం. గురువర్యులు: వెంపులూరు కిష్టయ్య దాసు, డోలు మాస్టర్: ప్రభాకర్, లంకా రమణయ్య, కీబోర్డ్ ప్లేయర్ సింహాద్రి, డప్పు: కన్నా, అల్పూరు మస్తాన్, దేవస్థాన,మరియు గ్రామ కమిటీ తాటిపర్తి పెద్ద రమణయ్య, తాటిపర్తి రమణయ్య ,కసుమూరు పెంచలయ్య, అలుపూరు పెంచలయ్య, గంపాల మస్తానయ్య, వెల్తురు నాగరాజు, తాటిపర్తి వెంకటేశ్వర్లు, అలుపూరు కృష్ణయ్య, బిరుదులు మీరయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగన్ పర్యటన వల్ల శాంతి భద్రతలకు విఘాతం

విశాలాంధ్ర- ముత్తుకూరు: గత ప్రభుత్వ హయాంలో అవినీతికి అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టబద్ధంగా జైల్లో ఉన్నవారిని వైసిపి అధినేత ములక్కాత్ పేరుతో పర్యటనలు చేయడం వల్ల రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం వాటితోందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆరోపించారు. నెల్లూరు జిల్లా పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో భాగంగా కోట్ల రూపాయలు అవినీతి చేసిన కాకాని గోవర్ధన్ రెడ్డిని నెల్లూరు సెంట్రల్ జైల్లో ములాకత్ నిర్వహించడం, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని వ్యక్తిగత విమర్శలు చేసిన నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ని పరామర్శించడం లాంటి ఘటనలను చూసిన తర్వాత రాష్ట్ర ప్రజలందరూ కూడా ఈ వైసీపీ పార్టీకి ఈ 11 సీట్లు కూడా ఇవ్వకుండా ఉంటే బాగుండేది అనే ఆలోచనలో రాష్ట్ర ప్రజలు ఉన్నారని తెలిపారు.

పింఛన్ల పథకం దేశంలోనే రికార్డ్ : సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పొదలకూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించినసూతన స్పౌజ్ పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్నసర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కొత్తగా మంజూరైన స్పౌజ్ పింఛన్ల పంపిణీకి పొదలకూరులోశ్రీకారం చుటారు. నెల్లూరు జిల్లాకు 5429 కొత్తగా స్పౌజ్ పింఛన్లు రాగా, సర్వేపల్లి నియోజక వర్గంలో 720 మందికి మంజూరయ్యాయిపింఛన్ల రూపంలో ప్రతి నెలా ఒకటో తేదీ మన జిల్లాలో రూ.133.18 కోట్లు పంపిణీ చేస్తున్నాం ఏడాదికి రూ.1600 కోట్లను పింఛన్ల కార్యక్రమానికి ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా రూ.33 వేల కోట్లు పంపిణీ ఇప్పటికే జరుగుతుండగా ఈ రోజు నుంచే కొత్తగా మరో1.08 పింఛన్లు పెరిగాయి ఏపీలో అమలవుతున్న పింఛన్ పథకం దేశ చరిత్రలోనే ఒక రికార్డ్. బీహార్లో ఇప్పటి వరకు పింఛన్ గా రూ.400 ఇస్తుండగా,ఎన్నికల నేపథ్యంలో ఇప్పుడు రూ.1100 పెంచారు హైదరాబాద్ వంటి మహానగరం, ఐటీ కంపెనీలు, ఆదాయం ఉన్న తెలంగాణ రాష్ట్రంలోనూ ఇస్తున్న పింఛన్ 2500 మాత్రమే చాలా రాష్ట్రాలు రూ.1000 లోపు మాత్రమే పింఛన్ గా ఇస్తున్నాయి వైసీపీ పాలనలో పింఛన్ ను రూ.2 వేలు నుంచి రూ.3 వేలు పెంచేందుకు ఐదేళ్లు పట్టిందికూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఇచ్చిన మాట ప్రకారం ఒకే సారి 4 వేలకు పెంచిందిఅన్నదాత సుఖీభవ పథకాన్ని రేపురాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించబో తున్నామన్నారు. కాకాణి కక్షపూరితంగా అడ్డుకున్న సోమశిల దక్షిణ కాలువ పెండింగ్ పనులను దాత సహకారంతో పూర్తి చేయించే సన్నాహాల్లో ఉన్నాం వెంకటాచలం మండలం చవటపాలెంలో 360కోట్లతో ఎన్.సీ.ఈ.ఆర్.టీ నిర్మాణ పనులు ప్రారంభం కాబోతున్నాయి అని చంద్రమోహన్ రెడ్డి అన్నారు

ఆదివారం కళాంజలి అవార్డ్స్ 2025

పాడుతా తీయగా స్వరాంజలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరులో ఈనెల మూడవ తేదీ ఆదివారం టౌన్ హాల్లో కళాంజలి సంస్థ ఆధ్వర్యంలో కళాంజలి అవార్డు ప్రధానోత్సవం జరుగుతుందని నిర్వాహకులు కళాంజలి సంస్థ వ్యవస్థాపకులు అనంత్, ఆర్గనైజర్ బెనర్జీ, గానం అకాడమీ చైర్ పర్సన్ ఏ. లక్ష్మీ ప్రసన్న, కళాంజలి కమిటీ సభ్యులు కృష్ణకుమార్ తదితరులు నెల్లూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కళాంజలి సంస్థ గత మూడు దశాబ్దాలుగా నెల్లూరు నగరంలో వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిని అవార్డుతో సత్కరించడమే కాక పలువురు పాడుతా తీయగా వంటి కార్యక్ర మాల్లో పాల్గొన్న ఎంతో మంది చిన్నారుల చేత నెల్లూరులో పెద్ద ఎత్తున కచేరీలు ఏర్పాటు చేసినటువంటి సంస్థని అటువంటి ఆధ్వర్యంలో ఈనెల మూడవ తేదీ ఆదివారం నెల్లూరు నగరంలోని టౌన్ హాల్లో ముగ్గురు సినీరంగ ప్రముఖులకు అవార్డులను అందజేయుచున్నామని తెలిపారు వారిలో సినీ గేయ రచయిత డాక్టర్ రాజేంద్రప్రసాద్, సినీ సంగీత దర్శకులు జై క్రిష్, పాడుతా తీయగారన్నర్ గెలిచిన కుమారి కీర్తన లకు అవార్డులు అందజే యడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమనికి ఆత్మీయ అతిథులుగా తుంగ శివప్రభాత రెడ్డి, గ్రోసుసుబ్బారావు,వాకటి విజయకుమార్ రెడ్డి, వీరి శెట్టి హాజరత్ బాబు తదితరులు హాజరవుతారని తెలిపారు అదేవిధంగా ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి నెల్లూరు టౌన్ హాల్లో అన్నమయ్య కీర్తనలు పై సీనియర్స్ అండ్ జూనియర్స్ పోటీ, అలాగే సినిమా పాటలు సీనియర్ కు మాత్రమే పోటీలు నిర్వహించబడునని ఈ పోటీలో పాల్గొనదలచిన వారు 9848959575 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు అలాగే ఆదివారం సాయంత్రం అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో పాడుతా తీయగా గాయనీ గాయకులు అనూష, జ్ఞాన శ్రీ, కీర్తన, గాయత్రి, నరసింహ కృష్ణయ్య లచే స్వరజూరి కార్యక్రమం ఉంటుంది అదేవిధంగా సురభి గాయత్రి గురుకృప కళాక్షేత్ర విద్యార్థిన విద్యార్థులచే ప్రత్యేక నృత్య ప్రదర్శన కలదని తెలిపారు కనుక నెల్లూరు నగరంలోని ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ కార్యక్రమానికి ఎటువంటి ప్రవేశ రుసుము లేదని ప్రవేశం ఉచితం వారు తెలిపారు.

ప్రకాశం ఇంజినీరింగ్ విద్యార్థికి 7.5 లక్షల ప్యాకేజీ

విశాలాంధ్ర- కందుకూరు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల 2025 బ్యాచ్‌కు చెందిన విద్యార్థి పీ. ప్రసాద్ ప్రముఖ మల్టీ నేషనల్ టెక్నాలజీ సంస్థ తేజస్ నెట్‌వర్క్స్‌లో రూ. 7.5 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగావకాశం పొందాడు. సాధారణంగా ఐఐటీలు, ఎన్ఐటీలు వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థల విద్యార్థులను మాత్రమే ఎంపిక చేసుకునే ఈ సంస్థలో, ప్రైవేట్ కళాశాల విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణం. కాలేజీలో అందించిన శిక్షణ, మెంటరింగ్, మాక్ ఇంటర్వ్యూలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు అతడిని ఈ స్థాయికి చేర్చాయి. ఈ సందర్భంగా కళాశాల కారస్పాండెంట్ డా. కంచర్ల విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి కంపెనీలో ఈ స్థాయి ప్లేస్‌మెంట్ కళాశాల ప్రతిష్టను, విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నదని పేర్కొన్నారు. ప్లేస్‌మెంట్స్ విజయవంతంగా సాగేందుకు కళాశాల ట్రెజరర్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అందించిన మద్దతును ప్రత్యేకంగా గుర్తుచేశారు. ప్రిన్సిపాల్ డా. చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ, కాలేజీలో అందించే శాస్త్రీయ శిక్షణ, పరిశోధన దృక్పథం, సాంకేతిక పరిజ్ఞానం వల్లే ఈ రికార్డు స్థాయి ఉద్యోగం సాధ్యమైందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యం, ధైర్యం, నెట్‌వర్కింగ్ సామర్థ్యాన్ని తీర్చిదిద్దడంలో కళాశాల పాత్ర కీలకమని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు మాట్లాడుతూ, ఈ విజయంతో ఇతర విద్యార్థులకు ప్రేరణ లభించనుందన్నారు. ఇది వ్యక్తిగత ఘనత మాత్రమే కాకుండా, బోధనా సిబ్బంది, శిక్షణా వ్యవస్థ కలిసి ఇచ్చిన ఫలితమని అభిప్రాయపడ్డారు. కళాశాల పరిశోధన మరియు అభివృద్ధి విభాగాధిపతి డా. ఎం. లక్ష్మణరావు, అకడమిక్ ఇన్చార్జి షేక్ మీరావలి, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్లు డా. కె. సుబ్బారెడ్డి, డా. కె. మోహన్ రావు, ఎం.ఎం. రాయుడు, అన్ని శాఖల విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పీ. ప్రసాద్‌ను హృదయపూర్వకంగా అభినందించారు.

ఏడిఆర్ఎం తనిఖీలు

విశాలాంధ్ర-నెల్లూరు : విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వేస్టేషన్లో శుక్రవారం సహాయ రైల్వేడివిజనల్ మేనేజర్ కె.శ్రీనివాసులు తనిఖీలు నిర్వహించాడు. ప్రతి మూడు నెలలకు నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా క్రూకంట్రోల్ కార్యాలయం ,స్టేషన్ సూపరేంటెండెంట్ కార్యాలయం, పాత, కొత్తరన్నింగ్ రూములను పరిశీలించి పలు సూచనలు చేశాడు. పై కార్యక్రమంలో ఆయన వెంటరైల్వే సేఫ్టీఅధికారులు,స్థానికఐ.ఓ.డబ్ల్యు పి.డబ్ల్యు,రైల్వేసిబ్బంది తదితరులుఉన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, టి.పి. గూడూరు, ఇందుకూరిపేట, వెంకటాచలం, పొదలకూరు, సంగం, కోవూరు, ఎ.ఎస్.పేట, ఆత్మకూరు, చేజర్ల, అనంతసాగరం, బుచ్చిరెడ్డిపాళెం, అల్లూరు, కొండాపురం, సీతారామపురం, దుత్తలూరు, పరికుంటపాడు, గుడ్లూరు, సైదాపురం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332